
వైభవం.. ఆదిశంకరాచార్యుల జయంత్యుత్సవం



కేపీహెచ్‌బీకాలనీ 6వ ఫేజులోని శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీజగద్గురు ఆదిశంకరాచార్య భక్త మండలి ఆధ్వర్యంలో 8వ వార్షికోత్సవాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం ఆదిశంకరాచార్యుల జయంత్యుత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. డాక్టర్ బ్రహ్మశ్రీ గరికపాటి నర్సింహరావు పాల్గొని వారి అమూల్యమైన ప్రవచనం చేశారు. సభా వేదిక అనేక మంది భక్తులతో కళకళలాడింది. ఆదిశంకరాచార్య స్తోత్ర పారాయణంతో సభా ప్రాంగణమంతా భక్తిపారవశ్యంతో పులకించింది. జయంత్యోత్సవాలను భక్తమండలి సభ్యులు కోదండరామయ్య, రామారావు, అప్పారావు, రంబాబునాయుడు, కళ్యాణ్‌వర్మ, చంద్రశేఖర్ పర్యవేక్షించారు.

– కేపీహెచ్‌బీకాలనీ



శ్రీజగద్గురు ఆది శంకరాచార్యుల జయంత్యుత్సవాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు





క్లుప్తంగా

ప్రభుత్వ అధ్యాపకురాలు శోభరాణికి డాక్టరేట్



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంగ్లిష్ విభాగానికి చెందిన అధ్యాపకురాలు ఆర్. శోభరాణికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. శోభరాణి 'టెస్టింగ్ ఆఫ్ స్కిల్స్ ఇన్ ఈఎస్ఎల్ సిట్యుయేషన్'అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించినందుకు ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్ అలివేలు మంగమ్మ మాట్లాడారు. ఎంతో వ్యయ ప్రయాసలు కోర్చి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించి డాక్టరేట్ పొందినందుకు శోభరాణిని అభినందించారు. అదే విధంగా ప్రతి అధ్యాపకులు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని పరిశోధనలు చేయాలన్నారు. ఒక చిన్న పరిశోధన అనేక సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. అనేక కొత్త విషయాలను వెలుగులోకి తెస్తుందన్నారు. ఏ దేశంలో పరిశోధనలు బాగా జరుగుతాయో ఆ దేశం అభివృద్ధిలో ముందంజలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డా. భవాని, డా.రమేష్ బాబు, డా. సాలయ్య, ఎస్.సురేష్, కరుణ, డా.కె. సుజాత, డా.పవన్‌కుమార్, డా.రాఘవేందర్, డా. ఐ.వాణి, రవికుమార్ పాల్గొన్నారు.

సిద్ధార్థ కళాశాలలో ఫేర్‌వెల్ డే



కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కళాశాల చైర్మన్ డా. నాగయ్య, ప్రెసిడెంట్ జి.భాస్కరరావు, డైరెక్టర్లు మధుసూదన్‌రావు, ఎస్.అరవింద్‌రావు, ప్రిన్సిపాళ్లు పద్మప్రియ, చంద్రశేఖర్‌నాథ్, కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో విద్యార్థులు చేసిన డ్యాన్స్ ఆకట్టుకుంది. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

27 నుంచి సప్తదశ వార్షికోత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీకాలనీలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు సప్తదశ వార్షికోత్సవాలు, జన్మదిన ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ ఫౌండర్, చైర్మన్ మేనేజింగ్ ట్రస్టీ కుమారస్వామి ఓ ప్రకటనలో తెలిపారు. వార్షికోత్సవాలకు ముఖ్యఅతిథులుగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, సెల్‌వెల్ కార్పొరేషన్ ఎండీ బండారు సుబ్బారావు, ఎంవీవీ సత్యనారాయణ, వర్‌టెక్స్ అధినేత సీజీ మురళీమోహన్, ఇమ్మడి జ్యువెల్లర్స్ అధినేత ఇమ్మడి రమేష్, బుస్సా ఆనంద్, ప్రముఖ సంఘ సేవకులు చికోటి ప్రవీణ్‌గుప్త హాజరవుతారని పేర్కొన్నారు.

అన్నదానం



కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ నాల్గో ఫేజ్‌లోని వినాయక ఆలయంలో ఆది శంకరాచార్యుల జయంతి సందర్భంగా మంగళవారం ప్రత్యేక అభిషేకాలు, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోదండ రామయ్య, శేఖర్‌రెడ్డి, కళ్యాణ్, శ్యాంచందర్, లింగమూర్తి, నరేందర్ రెడ్డి, గణపతి శర్మ, రాజేష్, దిగంబర్, మృత్యుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి



వార్డు కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్

మూసాపేట: మూసాపేటలోని వార్డు కార్యాలయంలో బస్తీ నాయకులు, స్థానికులతో కలిసి అన్ని డిపార్టుమెంట్ అధికారులతో మంగళవారం మూసాపేట కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి బస్తీలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేయడానికి సమావేశం ఏర్పాటు చేశానన్నారు. సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి వెంకటరమణ, మూసాపేట సెక్టార్ ఎస్ఐ రామకృష్ణ, వాటర్ వర్క్స్ మేనేజర్ సలోమి, వెటర్నరీ వైద్యులు లింగస్వామి, విద్యుత్ రాజేందర్, వర్కుఇన్‌స్పెక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించాం

- ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- ఫతేనగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ ప్రతినిధుల సమావేశం
- భారీగా హాజరైన కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు



సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
చిత్రంలో ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, నవీన్‌కుమార్, కార్పొరేటర్లు

బాలానగర్: నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ప్రజల్లో మంచి ఆదరణ ఉందని... పార్టీలకు అతీతంగా సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తున్నారని రైతుబంధు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం ఫతేనగర్ డివిజన్‌లో కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. 2014లో ఉన్న తెలంగాణకు నేటి తెలంగాణకు తేడాను గమనించాలన్నారు.

◆ 24 గంటలు విద్యుత్ సరఫరా, ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇచ్చామని పేర్కొన్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఆడపిల్లల వివాహాలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద ఆర్థికసాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించామన్నారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా పని చేసేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.

అర్హులందరికీ డబుల్ ఇళ్లు ఇస్తాం: ఎమ్మెల్యే

ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఇస్తామన్నారు. బాలానగర్, ఫతేనగర్ ఇండస్ట్రీ అసోసియేషన్‌కు సంబంధించి 47 ఎకరాల భూమి నుంచి 10 ఎకరాల భూమిని ప్రజావసరాలకు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఐడీపీఎల్ 400 ఎకరాల స్థలాన్ని ఇస్తే పేదలకు మరిన్ని ఇళ్లు నిర్మించి ఇస్తామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆ స్థలం కేటాయించే వరకు పోరాడతామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

◆ ప్రజలందరీ దీవెనలు కావాలని ఎన్నికల శంఖారావాన్ని పూరించి కార్యకర్తలు, నాయకుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. తన వెన్నంటే ఉన్న కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, కార్పొరేటర్లు పండాల సతీష్‌గౌడ్, ఆవుల రవీందర్‌రెడ్డి, ముద్దం నర్సింహయాదవ్, శిరీష బాబూరావు, సబిహాబేగం, మందడి శ్రీనివాసరావు, నాయకులు అంబటి సునీల్‌కుమార్, డివిజన్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



భారీగా హాజరైన నాయకులు, కార్యకర్తలు



శంఖారావం పూరిస్తున్న ఎమ్మెల్యే

మూడోసారి బీఆర్ఎస్‌ను గెలిపించుకుందాం



బాగ్‌అమీర్‌లో పార్టీజెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రోజాదేవి

ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్లు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేతృత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరంతరాయంగా లబ్ధి చేకూరుస్తున్నామని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయించే బాధ్యతను నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలన్నారు. మూడోసారి బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు.

– కూకట్‌పల్లి జోన్‌బృందం



బాలాజీనగర్ డివిజన్‌లో... కార్పొరేటర్ శిరీష



హైదర్‌నగర్ డివిజన్‌లో... కార్పొరేటర్ నార్నే



కేపీహెచ్‌బీ 9వ ఫేజ్‌లో.. కార్పొరేటర్ మందడి



జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్



అల్లాపూర్ డివిజన్‌లో.. కార్పొరేటర్ సబిహా బేగం

క్షేత్రస్థాయిలోకి వెళ్లి సమస్యలు పరిశీలిస్తున్నారా?

బీజేపీ నాయకుడు రవికుమార్‌యాదవ్

అల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ వెంకటేశ్వరనగర్ వీకర్ సెక్షన్, మాధవరం కాలనీల్లో గడప గడపకు బీజేపీ కార్యక్రమంలో మంగళవారం పార్టీ నాయకుడు రవికుమార్‌యాదవ్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియోజకవర్గాల్లో పబ్లిక్ కాంటాక్ట్స్ పేరుతో 15 శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి స్థానిక సమస్యలను పరిష్కరించాలని ప్రణాళికలు వేసుకున్నారు. కానీ ఈ సమావేశంలో వస్తున్న ఫిర్యాదులను అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలిస్తున్నారా అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఎన్ని సమస్యలు పరిష్కరించారో పత్రికా ప్రకటన ద్వారా ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.

◆ అదే విధంగా వివేకానందనగర్ డివిజన్‌లోని శాంతి నగర్, రామకృష్ణనగర్‌లలో కాలనీల్లో కొన్ని ఇళ్లల్లో నీటి సరఫరా సరిగా జరగడం లేదన్నారు. అయినా అధికారులు పట్టించుకోవటం లేదన్నారు. అదే విధంగా రిక్షాపుల్లర్ కాలనీ, రామకృష్ణ నగర్‌లలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదో ప్రజలకు చెప్పాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నరసింగరావు, విద్యాకల్పన ఏకాంత్‌గౌడ్, గోపాలరావు, శ్రీహరియాదవ్, మనోజ్, రాజు, గణేష్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

మలేరియా అవగాహన ర్యాలీ



ఓల్డ్ బోయిన్‌పల్లి: మలేరియా డేను పురస్కరించుకొని మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మలేరియా అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ అస్రా ఆధ్వర్యంలో సిబ్బంది మలేరియా వ్యాధి తగ్గడానికి రక్షణ కవచాన్ని వాడి ప్రాణాలను రక్షించుకోవాలనే నినాదంతో ఈ ర్యాలీ కొనసాగింది. అంజయ్యనగర్ బస్తీలలో దోమల బెడదా లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్‌లు బాగ్య, లక్ష్మీ, మహేశ్వరీ, కీర్తి ఎఎన్ఎమ్స్ శ్రావంతి, సంధ్య, సరిత, అశా, శ్రీదేవి, పోచమ్మ, అకౌంటెంట్ సునీల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వర్ష బీభత్సం



కూకట్‌పల్లి నియోజకవర్గంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో వర్షం పడటంతో రోడ్లపై వరద ప్రవాహం కనిపించింది. పలు కాలనీల్లో చెట్ల కొమ్మలు విరిగి కార్లపై పడ్డాయి. కొన్ని కార్లు ధ్వసమయ్యాయి.

– కూకట్‌పల్లి





బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్‌దే విజయం

అమీర్‌పేట: బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి అన్నారు.మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన సికింద్రాబాద్ మహబూబ్ ఫంక్షన్ హాల్లో జరిగిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి భారీ ఎత్తున తరలివెళ్లారు. ముందుగా ఎస్ఆర్‌నగర్, అమీర్‌పేట చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల మంచి కోసం పని చేసే ప్రభుత్వాలను ప్రజలు ఎప్పుడు ఆదరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంత్‌రావు, సంతోష్, బలరాం, నర్సింహ, ఉమానాథ్‌గౌడ్ పాల్గొన్నారు.

యువతిపై దాడిని అడ్డుకున్న వారికి సన్మానం

అమీర్‌పేట: బోరబండ బంజారానగర్‌లో నడి రోడ్డుపై ఓ ప్రేమోన్మాది కత్తితో యువతిపై చేసిన దాడిని అడ్డుకుని ప్రాణాలు కాపాడిన వ్యక్తులను ఎస్ఆర్‌నగర్ పోలీసులు సన్మానించారు. ప్రేమకు నిరాకరించిందన్న కోపంతో కిషోర్, లక్ష్మి అనే యువతి కళ్లల్లో కారం కొట్టి కత్తితో గొంతు కోసిన విషయం తెలిసిందే. కత్తితో మరోసారి వేటు వేసేందుకు ప్రయత్నిస్తుండగా అక్కడే ఉన్న మారుతి, రాథోడ్ శంకర్, రాథోడ్ రావ్‌జీ నాయక్, సయ్యద్ అజర్‌అలీ, ఆకాష్ అడ్డుకున్నారు. కిషోర్ చేతిలోని కత్తి చూపిస్తూ బెదిరించినా ధైర్యంతో ముందుకు వెళ్లి పట్టుకున్న సదరు వ్యక్తులను ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదులు, ఎస్సై ఆంజనేయులు అభినందించి సన్మానించారు. కళ్ల ముందు జరిగే ఇలాంటి దాడులను ఎవరూ ఉపేక్షించరాదన్నారు.

టాయిలెట్ క్లీనింగ్ మిషన్ వితరణ

సనత్‌నగర్: ఎస్ఆర్‌టీకాలనీలోని ప్రభుత్వ రౌండ్‌టేబుల్ పాఠశాలకు బీజేపీ నాయకులు టాయిలెట్ క్లీనింగ్ మిషన్‌ను అందజేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సహకారంతో సమకూర్చిన మిషన్‌ను మంగళవారం అమీర్‌పేట కార్పొరేటర్ కేతినేని సరళ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రాంతికుమార్, రవీందర్, దయానంద్, శ్రీశైలంగౌడ్, హృషికేశ్, చంద్రకుమార్, రాజనీష్‌కుమార్, సునీల్, శ్రీనివాస్‌యాదవ్, సరితాగౌడ్, మురళి, సుబ్బారావు పాల్గొన్నారు.